



చెరువుల సుందరీకరణతో ఆహ్లాదకరంగా కనిపిస్తున్న దృశ్యం

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- 542 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు
- ఎన్నికల విధుల్లో 3500 మంది అధికారులు

*మహేశ్వరం, నవంబర్ 29:* మహేశ్వరం నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గంలో 5,45,798 మంది ఓటర్లు ఉన్నారు. 542 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. మంగల్‌పల్లిలోని ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని సీవీఆర్ కళాశాలలో స్ట్రాంగ్ రూంను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట భద్రతను పోలీసులు ఏర్పాటు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో సుమారు 3500 మందికి పైగా అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**ఓటర్ల వివరాలు**

| | |
|---|---|
| సరూర్‌నగర్ మండలంలో | 1,25,788 |
| బాలాపూర్ మండలంలో | 3,3,804 |
| మహేశ్వరం మండలంలో | 65,945, |
| కందుకూరు మండలంలో | 51,40 |
| మహిళలు | 2,80,799 |
| పురుషులు | 2,64,934 |
| ఇతరులు | 67 |
| దివ్యాంగులు | 8,660 |
| సీనియర్ సిటిజన్లు | 7,017 |



నూతన హంగులతో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం బడంగ్‌పేటలో ఏర్పాటు చేసిన దృశ్యం

